క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ పటిష్టతకు కృషి చేయాలి



ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను కలిసిన విన్‌స్టన్‌బాబు

సాక్షి, భీమవరం : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి వైఎస్సార్ సీపీని పటిష్ట పరిచేందుకు పార్టీ శ్రేణులు కృషిచేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడిగా నియమితుడైన కుంచిలపల్లి విన్‌స్టన్‌బాబు శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. మైలా బత్తుల మైకేల్ రాజు, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి చైర్మన్ మోషేనురాజుకు సత్కారం



శాసనమండలి చైర్మన్ మోషేనురాజును సత్కరిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం : కుల, మతాలకు అతీతంగా పేదలకు సేవలందించే విధంగా బైబిల్ మిషన్ సభ్యులు పాటుపడాలని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు అన్నారు. భీమవరం మండలం తుందుర్రులో బైబిల్ మిషన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా మోక్షమార్గోపదేశ సభలు నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులు శనివారం మోషేనురాజును ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు. విల్లూరి పద్మాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి



కషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వీరవాసరం : నవుడూరులో రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ ఇన్‌చార్జి స్వామి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేందుకు 18 రకాల కషాయాలు వాడాలన్నారు. భూమిలో కరగని ఎరువులను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా సేంద్రియ విధానం అవలంభించాలని తెలియజేశారు. మండల ఇన్‌చార్జి దేవి నాగరాజు, ఐసీఆర్‌పీలు వినోద్ కుమార్, నవీన్ కుమార్, అంబేద్కర్ నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

సాక్షి, భీమవరం : విద్యార్థులు విద్యతోపాటు బాల్యవివాహలు, ఫోక్సో చట్టం వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని భీమవరం వన్‌టౌన్ ఏఎస్సై ఎం.రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని జూపూడి కేశవరావు మునిసిపల్ పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో స్టేషన్ రైటర్ వై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

తాడేపల్లిగూడెం: ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని డీఎం యేలూరి సత్యనారాయణమూర్తి చెప్పారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమం సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రయాణీకులు ఇచ్చిన సలహాలు, సూచనలకు ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు. ప్రయాణీకులు ఎక్కువ మంది స్పందించడం ఆనందంగా ఉందన్నారు. కార్గో వినియోగదారుల నుంచి స్పందన అధికంగా వచ్చిందన్నారు. ఈ సేవల్లో బైపాస్ సర్వీసులను పట్టణంలోకి తీసుకురావడం, కొత్త సర్వీసులు, నడపడం వంటి వాటిపై ఫోన్‌లు వచ్చాయన్నారు.

శివారు ప్రాంతాలకూ సాగునీరు



చెరుకువాడలో రైతులతో మాట్లాడుతున్న ఈఈ దక్షిణామూర్తి, ఇరిగేషన్ అధికారులు

ఉండి: శివారు ప్రాంతాల్లోని ప్రతి ఎకరాకు సాగునీటి సరఫరా చేస్తామని ఈఈ ఎం దక్షిణామూర్తి అన్నారు.శనివారం ఉండి మండలం చెరుకువాడ గ్రామ శివారు ప్రాంతాలకు సాగునీటి సరఫరాను పరిశీలించేందుకు సర్పంచ్ కొండవేటి సాంబశివరావు ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారుల బృందం పర్యటించారు. ఈ సందర్భంగా ఉండి కాలువను పరిశీలించి చెరుకువాడ తదితర ప్రాంతాల రైతులతో ముఖాముఖీ మాట్లాడి సాగునీటి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈఈ మాట్లాడుతూ ఉండి కాలువ శివారు ప్రాంతం కావడంతో వంతులవారీ విధానంలో సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఈఈ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా సాగునీటి ఎద్దడి తలెత్తకుండా నీటి సరఫరా తీరుతెన్నులు, వంతులవారీ విధానంపై అధికారులు రైతులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం సాగునీటికి ఎక్కడా ఇబ్బంది లేదని సీలేరు జలాలు ఇన్‌ఫ్లో 3,972 క్యూసెక్కులుగా ఉందని అన్నారు. ఉండి, వెంకయ్యవయ్యేరు కాలువల పరిధిలో స్థానిక రైతులకు వంతులవారీ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. సాగునీటి ఇబ్బందులు నెలకొన్న చోట వంతుల వారీ విధానం , అవసరాన్ని బట్టి నీటి సరఫరా పెంచాలని అన్నారు. చెరుకువాడ రైతుల నుంచి వస్తున్న విన్నపం మేరకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఒక్క ఎకరాకు కూడా సాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం యండగండిలో నూతనంగా నిర్మిస్తున్న వియ్యర్ పనులను ఈఈ పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉండి సబ్ డివిజన్ డీఈ పీఎస్‌వీవీఎస్ మూర్తి, ఇరిగేషన్ ప్రత్యేకాధికారి ఏవీ వెంకటేశ్వరరావు, ఏఈలు ఫణిశంకర్, ప్రసాదరాజు, సర్పంచ్ కే సాంబశివరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

సాక్షి, భీమవరం : మహిళా పోలీసుల పరిధిలోని గ్రామాల్లో నాటుసారా, సుంకం చెల్లించని మద్యం, గంజాయివంటి మాదక ద్రవ్యాలు విక్రయాలు, వినియోగం వంటి సమాచారాన్ని అధికారులకు తెలియచేయాలని సెబ్ సీఐ వీవీవీఎస్ఎన్ వర్మ అన్నారు. స్థానిక సెబ్ కార్యాలయంలో భీమవరం పట్టణం, రూరల్ మహిళా పోలీసులతో శనివారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం అక్రమ విక్రయాలు, బెల్టుషాపుల నిర్వహణ, పేకాట, కోడిపందేలు, ఇసుక అక్రమ రవాణాపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు తమకు సమాచారం అందిస్తే నిందితులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వర్మ హెచ్చరించారు. ఎస్సై బి.రాజేంద్రప్రసాద్, కానిస్టేబుల్ గణేష్, ప్రసాద్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సర్రాజు చిరస్మరణీయుడు

- రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు మేడిద జాన్సన్
- ఉండి మండలం వాండ్రంలో ఘనంగా సర్రాజు సంతాప సభ



సర్రాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మేడిద జాన్సన్, పీ గోపాలకృష్ణంరాజు

ఉండి: రాష్ట్ర క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు మేడిద జాన్సన్ అన్నారు. శనివారం ఉండి మండలం వాండ్రం కోట్ల ఫంక్షన్ హాల్‌లో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆదేశాల మేరకు ఆయన సోదరుడు పీ గోపాలకృష్ణంరాజు ఆధ్వర్యంలో సర్రాజు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉండి, కాళ్ల, పాలకోడేరు, ఆకివీడు మండలాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సర్రాజు అభిమానులను పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జాన్సన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాల రూపంలో మన మధ్యనే సర్రాజు ఉన్నారని అన్నారు. ఆయన హయాంలో ఎమ్మెల్యేగా సుమారు రూ.850 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసారన్నారు. వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న మాట్లాడుతూ సర్రాజు మరణం వైఎస్సార్ సీపీకి, నియోజకవర్గానికీ తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, సీనియర్ నాయకుడు సుబ్బరాజు, రాష్ట్ర డైరెక్టర్లు కొత్రపాటి అనిత, గులిపల్లి అచ్చారావు, జగ్గరోతు విజయ్, జెడ్పీటీసీలు రణస్తుల కనకదుర్గ, సోమేశ్వరరావు, ఎంపీపీలు ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, పెన్మత్స శిరీషవిశ్వనాథరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, ధనరాజు, వేగేశ్న రాంబాబు, పెన్మత్స శ్రీనివాసరాజు, సాగిరాజు హరివర్మ, వేగేశ్న జయరామకృష్ణంరాజు, గంద్రాజు రాజేష్‌వర్మ, దుండి అశోక్, అంబటి రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ జామి హైమావతి, మన్నే లలితాదేవి, వానపల్లి బాబూరావు, ఆనందవర్మ, కరిమెరక చంద్రరావు, ముదునూరి వెంకటసోమరాజు, బోసురాజు, అంగర రాంబాబు, గుండాబత్తుల సుబ్బారావు, తాటిపట్టి పెదవీరప్ప, శేషాద్రి శ్రీను,రాయి సతీష్, కమతం బెనర్జీ, కేశిరెడ్డి మురళీ, కటిక శ్రీదేవి, బందెల ప్రమీల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉగాదిలోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

ఆర్డీవో దాసి రాజు



వెంప గ్రామంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఆర్డీవో దాసి రాజు

భీమవరం అర్బన్ : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో దాసి రాజు అధికారులను ఆదేశించారు. భీమవరం మండలంలోని వెంప గ్రామంలో జగనన్న లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. ఇటీవల తాగునీరు రావడం లేదని లబ్ధిదారులు ఆర్డీవో దాసిరాజు దృష్టికి తీసుకురావడంతో ఆయన కార్యదర్శితో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు వాతావరణం అనుకూలంగా ఉందని, ప్రభుత్వం తరుపున ఇళ్లు నిర్మించుకునేవారికి వెంటనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఉగాది లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రీలకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునే విధంగా హౌసింగ్, సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. హౌసింగ్ ఏఈ శశికుమార్ మాట్లాడుతూ 44 ఇళ్లు నిర్మాణాలు పూర్తయ్యాయని 34 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఆర్డీవో దాసిరాజు వెంట తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీవో రామచంద్రప్రభు, హౌసింగ్ ఏఈ శశికుమార్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

జగన్ పాలనలో బీసీలకు ప్రాధాన్యత



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పెండ్ర వీరన్న

భీమవరం (ప్రకాశంచౌక్) : బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి వారికి రాజకీయ భవిష్యత్ కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర సంచారా జాతుల కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. శనివారం భీమవరంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్, జ్యోతిరావుపూలే వంటి మహనుభావుల ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యసభ, మంత్రి వర్గం దగ్గర నుంచి ఎమ్మెల్సీల పదవుల వరకు బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు అధిక సంఖ్యలో పదవులు ఇచ్చి గౌరవించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు. బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని వారు బ్యాక్ బోను లాంటి వారిని గుర్తించి బీసీలకు పదవుల్లో సముచిత స్థానం కల్పించి బీసీల పక్షపాతిగా నిలిచారన్నారు. ముఖ్యంగా ఇటీవల ప్రకటించిన 18 ఎమ్మెల్సీ స్థానాలకుగాను 14 మంది బీసీలకు అవకాశం కల్పించి జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ బలహీనవర్గాల అభివృద్ధి చూసి ఓర్వలేక సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై తప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. వారికి తోడు పచ్చమీడియా సీఎంపై విషపు రాతలు రాస్తున్నాయన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు, ముఖ్యంగా బలహీన వర్గాలు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలబడతాయని పెండ్ర వీరన్న స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సాలా అశోక్, సంచారా జాతుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు గంటి వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రచారా అధ్యక్షులు రేలంగి శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాళ్ల పీహెచ్‌సీలో విచారణ



కాళ్ల పీహెచ్‌సీలో విచారణ అధికారికి సమస్యలు చెబుతున్న ఆశా కార్యకర్తలు

కాళ్ల: ఆశా వర్కర్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ డాక్టర్ మానసికంగా వేధిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదుపై కాళ్ల పీహెచ్‌సీలో శనివారం వైద్యాధికారులు విచారణ చేపట్టారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు అడిషనల్ డీఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ భాను నాయక్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. దీనిలో భాగంగా ఆశా కార్యకర్తల నుంచి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సమాచారాన్ని కూలంకషంగా అడిగి రాతపూర్వకంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు సెలవులు పెట్టుకోవడానికి మండల వైద్యాధికారిని సంప్రదించాల్సిన అవసరం లేదని అన్నారు. ఉన్నతాధికారులు ఎవరైనా కిందిస్థాయి సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తే నేరుగా జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. విచారణలో వచ్చిన ఆరోపణల పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. డీఐఓ డాక్టర్ దేవసుధ, ఆశ నోడల్ అధికారి బాలు, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడొద్దు



ఇంజనీరింగ్ అసిస్టెంట్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారి ఎల్ ఏడుకొండలు

ఉండి: పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల్లో నిర్వహించే ప్రతి పనిలోనూ నూటికి నూరుశాతం నాణ్యత పాటించాలని ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి ఎల్ ఏడుకొండలు అన్నారు. శనివారం నియోజకవర్గ స్థాయిలో ఉండిలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన, ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ రహదారులు, భవనాల నిర్మాణంలో నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ భీమవరం ఎస్‌వీ రమణ్, ఏఈఈ రాధాకృష్ణ, జేఈ ప్రసాదరాజు, నాలుగు మండలాల పీఆర్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎలుకల మందు పంపిణీ



చెరుకుమిల్లిలో ఎలుకల నివారణ మందు కలుపుతున్న దృశ్యం



కాళ్లలో ఎలుకల నివారణ మందు పంపిణీ చేస్తున్న అధికారులు

ఆకివీడు: రబీ సాగులో ఎలుకల బెడదను తొలగించేందుకు రైతులంతా సమష్టిగా కృషి చేయాలని మండల వ్యవసాయాధికారి ప్రియాంక పిలుపునిచ్చారు. మండలంలోని చెరుకుమిల్లిలో స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద ఉన్న ఆర్బీకేలో సామూహిక ఎలుకల మందును శనివారం తయారు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రోమోడయోలిన్ మందును మంచినూనె, నూకలు కలిపి గుర్తించిన ఎలుకల బొరియల్లో వేసి, మట్టితో పూడ్చాలని సూచించారు. రైతులు ఎలుకల నిర్మూలనకు శ్రద్ధ చూపాలన్నారు. రబీ సాగు పుష్కలంగా ఉందని, మంచి దిగుబడులు వస్తాయన్నారు. ఎలుకలు విజృంభిస్తే దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని చెప్పారు. కార్యక్రమంలో కేవీకే డైరెక్టర్ నంద్యాల చల్లారావు, రైతులు కేశిరెడ్డి అశోక్ కొటికలపూడి సీతారామయ్య, ఆర్బీకే ఇన్‌చార్జిలు పాల్గొన్నారు. చెరుకుమిల్లి ఆర్బీకే వద్ద జరిగిన కార్యక్రమంలో మేకా నాగరాజు, బూరగ కిషోర్, దాట్ల సుబ్బరాజు, అంగర సాంబశివరావు, ఆర్బీకే ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎలుకల మందు పంపిణీ

కాళ్ల: సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఆయా పంచాయతీ కార్యాలయాలు వద్ద శనివారం ఎలుకల మందు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, సొసైటీల అధ్యక్షులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎంపీటీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు. ప్రధానంగా పెదఅమీరం, కాళ్ళ, బొండాడ, సిసలి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాసరావు చేతుల మీదుగా రైతులకు ఎలుకల మందు పొట్లాలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏఓ సీహెచ్.జయవాసుకి, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

సామూహిక చర్యతో సత్ఫలితాలు

ఉండి: సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా ప్రారంభించినట్లు ఏడీఏ కేఏఎస్ఎస్ శ్రీనివాస్, ఏఓ సంధ్య తెలిపారు. శనివారం ఉండిలో ఎలుకల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా రైతులకు అందిస్తున్న బ్రోమోడయోలిన్ మందు పంపిణీ కార్యక్రమాన్ని ఏడీఏ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఓ సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏడీఏ మాట్లాడుతూ సామూహిక ఎలుకల నిర్మూలన నిర్లక్ష్యం చెయవ్వదని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఏలు జే ఆల్‌ఫ్రెడ్, పుప్రియ, పలువురు రైతులు పాల్గొన్నారు.

కోతల బడ్జెట్‌ను సవరించాలి

పాలకోడేరు: ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కోతల బడ్జెట్‌ను వెంటనే సవరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జేఎన్వి గోపాలన్ డిమాండ్ చేశారు. బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ దాన్ని తక్షణం సవరించాలని కోరుతూ పాలకోడేరు తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించి ప్రభుత్వాలకు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ సామాన్య, మధ్యతరగతి, రైతాంగం, వ్యవసాయ కూలీలకు ఈ బడ్జెట్ వల్ల ఎటువంటి ఉపయోగం లేద న్నారు. అన్ని రంగాల్లో కోతలు విధించి కార్పొరేట్లకు అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని మండిపడ్డారు. వ్యవసాయంలో ఎరువులు పురుగు మందులు సబ్సిడీ తగ్గించారన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల్లో కోత విధించారని దీని వల్ల పని దినాలు తగ్గుతాయన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం ప్రాజెక్టు అంశాలను బడ్జెట్‌లో ప్రస్తావించలేదన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం షేక్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి అశ్రియ, లక్ష్మీ, సత్యనారాయణ, మరియమ్మ పాల్గొన్నారు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



కేశవరావు హైస్కూల్లో బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్) : స్థానిక 20వ వార్డు కేశవరావు హైస్కూల్లో శనివారం విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పీబీవీఎల్ సరోజిని, ఏఎస్సై రామకృష్ణ, అడ్వకేట్ ఇందిరా దేవి బాల్య వివాహాల వల కలిగే ఆరోగ్య సమస్యలు, ఇబ్బందులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కె.శాంతకుమారి, సావిత్రి, హసీనా, వీఆర్వో వీరవేణి, సచివాలయ డబ్ల్యూపీఎస్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

అగస్త్యేశ్వరుడికి నైవేద్యం



స్థానిక అగస్త్యేశ్వరుడి ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దిన శిల్పి వెంకటరత్నంకు సత్కారం

ఆకివీడు: మహాశివరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక భుజబలరాయుడు మంచినీటి చెరువు వద్ద వేంచేసియున్న అగస్త్యేశ్వరుడికి శనివారం అఖండ అన్న నైవేద్యం సమర్పించారు. తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయానికి నూతనంగా రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దిన శిల్పి బండారు వెంకటరత్నం నాయుడును ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాడపల్లి వెంకటేశ్వరరావు, సభ్యులు వాడపల్లి రాంబాబు, మోహన్, జగన్, గణపతి, స్థానిక పెద్దలు చుండూరి వెంకట్రావు, జగ్గరోతు విజయ్‌కుమార్, మోరా జ్యోతిరెడ్డి, మన్నే పోతరాజు, లలితాదేవి, పడాల శ్రీనివాసరెడ్డి, కుంకట్ల దానయ్య, పోసిన గోపాలరావు, గేదల అప్పారావు, తిప్పా దుర్గా భవానీ, తిమ్మారెడ్డి మాధవి పాల్గొన్నారు.

డాక్టర్ స్వర్ణలతకు అవార్డు



అవార్డు అందుకుంటున్న స్వర్ణలత

పాలకోడేరు: డాక్టర్ స్వర్ణలత 23 సంవత్సరాల నుంచి అందిస్తున్న సమాజ సేవలను గుర్తించి ఆదర్శ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అందించే అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదర్శ సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రొక్కల నాగ బుజ్జి చేతుల మీదుగా తణుకు అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శనివారం ఆమె అవార్డును తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి అనేక మంది సేవామూర్తులు హాజరయ్యారు. విస్సాకోడేరుకు చెందిన సెయింట్ జాన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకురాలు డాక్టర్ డి.ఆర్ స్వర్ణలతకు అవార్డు రావడంపై ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెన్మత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్ బాబు, ఎంపీటీసీలు బొల్లం గాంధీ, లక్ష్మీపతి తదితరులు అభినందనలు తెలిపారు.